# అన్నిచోట్ల బరమాత్మవు

ప|| అన్నిచోట్ల బరమాత్మవు నీవు | యిన్నిరూపుల భ్రమయింతువుగా

|| చ|| పాలజలధి నుండి బదరీవనాన నుండి | ఆలయమై గయలో బ్రయాగ నుండి |
భూలోకనిధిపై పురుషోత్తమాన నుండి | వేలసంఖ్యలరూపై విచ్చేతుగా

|| చ|| వుత్తరమధురలో నయోధ్యలోపల నుండి | సత్తైననందవ్రజాన నుండి |
చిత్తగించి పంచవటి సింహాద్రిలోన నుండి | వత్తుగా లోకములు పావనము సేయగను

|| చ|| కైవల్యమున నుండి కమలజలోకాన | మోవగ శ్రీరంగమున నుండి |
యీవల నావల నుండి యీవేంకటాద్రిపై నీవే నీవే వచ్చి నెలకొంటిగా ||

www.telugulyrics.org



Contributed By: Somayajulu Sistla